మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | ఆదివారం | 17-08-2025 | సంపుటి : 14 | సంచిక :72 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Sunday | 17-08-2025 | Volume :14 | Issue:72 | Pages:8 | Cost : 3 |


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలుకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

## ఎన్డీఏ ఉప రాష్ట్రపతి అభ్యర్థి ఎవరు..?



పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో చోటుచేసుకున్న అనూహ్య పరిణామంతో దేశంలో ఒక్కసారిగా రాజకీయ వాతావరణం మారిపోయింది. ఉపరాష్ట్రపతి పదవికి జగ్‌దీప్ ధన్కడ్ రాజీనామా దేశంలో సరికొత్త చర్చకు దారితీసింది. ఈలోగా ఉపరాష్ట్రపతి ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం (%జుజ×%) తేదీలు ఖరారు చేయడంతో భారత చరిత్రలో ఇది రెండవ మధ్యంతర ఉపరాష్ట్రపతి ఎన్నికగా నిలుస్తుంది. ఇప్పుడు కాబోయే ఉపరాష్ట్రపతి ఎవరు అన్న అంశంపైనే విస్తృత చర్చ జరుగుతోంది. ప్రస్తుత సంఖ్యాబలం ప్రకారం అధికార నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (%చీణూ%) కూటమికి చెందిన అభ్యర్థే గెలుపొందే అవకాశాలు ఉన్నందున.. ఆ కూటమిలో జరుగుతున్న కసరత్తు ఆసక్తికరంగా మారింది. తాజాగా జరిగిన ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఇదే అంశంపై చర్చించి.. నిర్ణయాధికారాన్ని కూటమి పెద్దన్న భారతీయ జనతా పార్టీ (%దీజీూ%) అగ్రనాయకత్వానికే అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డాకు ఈ నిర్ణయాధికారాన్ని కట్టబెడుతూ తీర్మానం కూడా చేశారు. అంటే పార్లమెంట్ ఉభయసభల్లో సభా నాయకులుగా ఉన్న ఈ ఇద్దరు ప్రభుత్వ శాసన వ్యూహాల్లో కీలక పాత్ర పోషిస్తున్నందున భారత ఉపరాష్ట్రపతి పదవికి ఎన్డీఏ అభ్యర్థిని ఎన్నుకునే అధికారాన్ని కట్టబెట్టారు. అయితే బీజేపీలోని అత్యుతన్న నిర్ణయాత్మక విభాగం (బీజేపీ పార్లమెంటరీ బోర్డు) ఉపరాష్ట్రపతి అభ్యర్థిని ఎంపిక చేయడం కోసం ఈ నెల 17న (ఆదివారం) సాయంత్రం గం. 6.00కు సమావేశం కానుంది. ఈ నేపథ్యంలో ఉపరాష్ట్రపతి

2 లో

## నా గెలుపే నా ప్రత్యర్థులకు దు:ఖం



హైదరాబాద్, ఆగస్టు 16: 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే తన లక్ష్యమని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. తద్వారా ప్రపంచంలోనే గొప్ప రాష్ట్రంగా తెలంగాణను మారుస్తానని ఆయన ప్రకటించారు. తెలంగాణ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. శనివారం హైదరాబాద్ కళ్యాణ్ నగర్‌లోని తెలంగాణ జెన్ కో ఆడిటోరియంలో ప్రముఖ కవి అందేశ్రీ ప్రచురించిన హసిత భాష్పాలు పుస్తకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు.

అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ సమాజం కవులకు స్పూర్తిని ఇచ్చిన గడ్డ అని అభివర్ణించారు. నిజమైన ఉద్యమకారులు ఎవరూ నేను ఉద్యమకారుడిని అని చెప్పుకోరన్నారు. అందే శ్రీ ఎప్పుడూ తాను ఉద్యమకారుడినని చెప్పుకోలేదని సోదాహరణగా వివరించారు. ఉద్యమకారుడిని అని చెప్పుకున్న వాళ్లకు టీవీలు, పేపర్లు, రూ.వేల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయంటూ ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ అగ్రనాయకత్వాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా సూటిగా ప్రశ్నించారు.గూడ అంజయ్య, అందే శ్రీ, గద్దర్, గోరేటి వెంకన్న వంటి కవులు.. తెలంగాణ ప్రజల్లో స్పూర్తి నింపారని గుర్తు చేశారు. అందే శ్రీ, గద్దర్‌లు తెలంగాణ ప్రజల స్వేచ్ఛను ఆకాంక్షించారని చెప్పారు. తాను ఎవరిని శత్రువుగా చూడనని.. శత్రువుగా చూడాలంటే వారికి ఆ స్థాయి ఉండాలన్నారు రేవంత్. 2006 నుంచి ప్రారంభమైన తన రాజకీయ జీవితంలో 17 ఏళ్లలో ముఖ్యమంత్రి అయ్యానని తెలిపారు.తెలంగాణ ప్రజలు తనకు ఇచ్చిన ఈ అవకాశాన్ని వారి అభ్యున్నతి కోసం ఉపయోగిస్తానని స్పష్టం చేశారు. తనకు నచ్చని వారిపై అధికారాన్ని ఉపయోగించే మూరు?ణ్ణి కాదన్నారు. తెలంగాణ ప్రజలు తనపై పెద్ద బాధ్యత పెట్టారని పేర్కొన్నారు. తన గెలుపే ప్రత్యర్థులకు దుఃఖమని తెలిపారు. తాను సీఎంగా సంతకం పెట్టడం వాళ్ల గుండెలపై గీత పెట్టినట్లేనని ఆయన చెప్పుకొచ్చారు.

'109 దేశాల నుంచి వచ్చిన సుందరీమణులతో జయ జయ హే తెలంగాణ పాట పాడించాను.. ఇంత కంటే ఇంకా ఏం కావాలి?' అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణ తల్లి ముందు వారిని మోకారిల్లేలా చేశానని చెప్పారు. భవనాలు ఎవరైనా కడతారు.. అద్దాల మేడలు, రంగుల గోడలు.. ఇది అభివృద్ధి కాదని సీఎం రేవంత్ తనదైన శైలిలో వ్యాఖ్యానించారు.

పేదలు ఆత్మగౌరవంతో తలెత్తుకోవడమే అభివృద్ధని ఆయన అభివర్ణించారు. 4 లక్షల ఇందిరమ్మ ఇళ్లతో పేదలు ఆత్మగౌరవంతో బతకుతున్నారని ఆయన చెప్పారు. రేషన్ కార్డులు, సన్నబియ్యంతో పేదల ఆత్మగౌరవం పెంచామన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం తన పదవిని వాడనని.. పేదల కోసమే పని చేస్తానని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కుండబద్దలు కొట్టారు.

## రేవంత్ రెడ్డికి విషం ఎక్కువ.. విషయం తక్కువ



హైదరాబాద్: సీఎం రేవంత్ సర్కార్‌పై ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గోల్కొండలో, క్రెడాయక్ కార్యక్రమంలో సీఎం రేవంత్ సొల్లు పురాణం చెప్పారని విమర్శించారు. రేవంత్ రెడ్డికి విషం ఎక్కువ.. విషయం తక్కువ.. అని ఎద్దేవా చేశారు. మధ్యతరగతి వాడినని చెప్పుకునే రేవంత్ రెడ్డి.. తన బూట్లు, బెల్ట్, టీ షర్టులు ఎంత విలువనో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇతర వ్యాపారాల మీద ఉన్న యావ రేవంత్‌కు ఇంగ్లీష్ నేర్చుకోవటంలో లేదన్నారు.తెలంగాణలో నిర్మాణ రంగం కుదేలవటానికి ముఖ్య కారణం రేవంత్ రెడ్డి అని దాసోజు శ్రవణ్ ఆరోపించారు. బ్రాండ్ హైదరాబాద్ క్రియేట్ చేసిందే కేసీఆర్, కేటీఆర్ అని తెలిపారు. నిర్మాణరంగానికి ముఖ్యమంత్రి నమ్మకం కల్పించలేకపోయారని పేర్కొన్నారు. బాధ్యత లేని వ్యక్తి ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చుంటే ఎలా ఉంటుందో చూస్తున్నామని విమర్శించారు. కుక్కతోక వంకర మాదిరి రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పోలీసులను వాడుకుని రేవంత్.. బీఆర్ఎస్ నేతలను హింసిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.రేవంత్ రెడ్డికి విజన్ లేదు.. విజ్ఞం లేదని శ్రవణ్ ఆరోపించారు. ఎంత సేపు కేసీఆర్‌ను తిట్టడం, చంద్రబాబును పొగడటం తప్ప ఆయనకు ఏదీ చేత కాదని విమర్శించారు. హైదరాబాద్ అనేది రెవెన్యూ ఇంజిన్ అని పేర్కొన్నారు. నిర్మాణ రంగం

2 లో

## రోడ్ల డ్యామేజీపై మంత్రి కోమటిరెడ్డి సమీక్ష..



హైదరాబాద్: భారీ వర్షాల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన రోడ్ల డ్యామేజీపై అధికారులతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. వరద ప్రవాహాలకు రాష్ట్ర వ్యాప్తంగా 454 చోట్ల ఆర్ అండ్ బీ రోడ్లు దెబ్బతిన్నాయని తెలిపారు. 629 కిలో మీటర్ల రోడ్డు దెబ్బతిన్నట్లు అధికారులు నివేదిక ఇచ్చినట్లు చెప్పారు. రోడ్ల మరమ్మత్తులపై పనులు ప్రారంభించినట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వం వేసిన నాణ్యతా రహిత రోడ్ల వల్లే ఇలాంటి పరిస్థితులు ఏర్పాడ్డాయని ఆరోపించారు.భారీ వర్షాల కారణంగా 22 చోట్ల రోడ్లు తెగిపోతే వెంటనే 4 చోట్ల తాత్కాలిక పునరుద్ధరణ చేసినట్లు మంత్రి వెంకట్ రెడ్డి చెప్పుకొచ్చారు. 171 చోట్లలో ఇంకా కాజ్ వే, కల్వర్టులు వద్ద వరద ప్రవాహం ఉన్నట్లు పేర్కొన్నారు. 108 రాకపోకలకు ఇబ్బంది ఉన్న ప్రాంతాలను గుర్తించినట్లు చెప్పారు. 71 చోట్ల క్లియర్ చేయగా.. మిగతా చోట్ల సహాయక చర్యలు కొనసాగిస్తున్నట్లు వివరించారు. వాగుల వెంట 58 కి.మీ రోడ్డు కోతకు గురైందని, అందులో 378 మీటర్లు రోడ్డును ప్రభుత్వం మూసివేసిందని తెలిపారు. మొత్తంగా 147 చోట్లలో కాజ్ వే, మైనర్ బ్రిడ్జిలు, కల్వర్టులు తాత్కాలికంగా, శాశ్వతంగా పునరుద్ధరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అవసరమైతే తప్ప రావొద్దని మంత్రి సూచించారు.

## సీఎం రేవంత్‌పై కోమటిరెడ్డి ఫైర్



తెలంగాణ కాంగ్రెస్‌లో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అంశం హాట్ టాపిక్‌గా మారింది. మంత్రివర్గ విస్తరణలో ఆయనకు నిరాశ ఎదురవడంతో అప్పటి నుంచి సీఎం రేవంత్‌పై అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారు. నిత్యం విమర్శలు చేస్తూ పొలిటికల్ హీట్ పెంచుతున్నారు. అటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సైతం అధిష్ఠానం కోమటిరెడ్డికి మంత్రి పదవి ఇస్తామన్నది నిజమేనని చెప్పడం గమనార్హం. అయితే అధిష్ఠానం ఇచ్చిన హామీతో పాటు తన పనితనాన్ని చూసి మంత్రి పదవి ఇవ్వాలని కోమటిరెడ్డి చెబుతున్నారు. అన్నదమ్ముళ్లకు ఇద్దరికీ మంత్రి పదవి ఇస్తే ఏమవుతుందని ప్రశ్నిస్తున్నారు. ఈ క్రమంలో మరోసారి కోమటిరెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. పైసలు, నిధులు అన్నీ మీకేనా అంటూ రేవంత్ రెడ్డిని నిలదీశారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం ఎల్లగిరిలో జరిగిన సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ విగ్రహావిష్కరణ సభలో కోమటిరెడ్డి పాల్గొన్నారు. గత 20 నెలలుగా మునుగోడు నియోజకవర్గంలో రోడ్లు, భవనాల నిర్మాణాల కోసం ఒక్క రూపాయి కూడా నిధులు రాలేదని రాజగోపాల్ రెడ్డి ఆరోపించారు. మంత్రిని వందసార్లు కలిసినా ఫలితం లేకపోయిందని, ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వాన్ని ప్రశ్నించక తప్పదన్నారు. "పదవులు మీరే తీసుకుంటున్నారు.. నిధులు కూడా మీరే తీసుకుంటున్నారని అడగాలా వద్దా?" అని రాజగోపాల్ రెడ్డి ప్రశ్నించారు. తాను ముఖ్యమంత్రిని కానీ, పార్టీని కానీ విమర్శించడం లేదని, మునుగోడు నియోజకవర్గానికి నిధులు రావడం లేదనే ఆవేదనతోనే ఈ వ్యాఖ్యలు చేస్తున్నానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలోనే ఆయన పై వ్యాఖ్యలు చేశారు. "వలిగొండ-చౌటుప్పల్ రోడ్డు నిర్మాణ పనులు నిలిచిపోయాయి. ఎందుకంటే కాంట్రాక్టర్లకు బిల్లులు రావడం లేదు. ఆ బిల్లులు ముఖ్యమంత్రి ఆదేశిస్తేనే వస్తాయి. అందుకే నేను ముఖ్యమంత్రిని ఉద్దేశించి పదవులు మీకే.. పైసలూ మీకేనా? అని అడిగాను" అని రాజగోపాల్ రెడ్డి వివరించారు.

2 లో

## ఓట్ చోరీ ప్రచారం



న్యూఢిల్లీ: ఓట్ చోరీకి పాల్పడుతోందంటూ ఎన్నికల కమిషన్‌పై వరుస విమర్శలు గుప్పిస్తున్న కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ మరోసారి ఓట్ల చౌర్యంపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. హాస్యం, వ్యంగ్యం మేళవించిన స్పూఫ్

2 లో


## తెలంగాణలో భారీ వర్షాలు, 9 జిల్లాలకు ఎల్లో అలెర్ట్..



తెలంగాణలో గత కొన్ని రోజులుగా అల్పపీడన ప్రభావం కొనసాగుతోంది. దీంతో, రాష్ట్రంలో 3 రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ రోజు, నిర్మల్, నిజామాబాద్, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి, సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో, రాష్ట్ర వ్యాప్తంగా 9

2 లో

## టీపీసీసీ మహేష్ కుమార్ గౌడ్ కు అరుదైన ఫొటోను అందచేసిన కాంగ్రెస్ నేతలు



**ఉప్పల్, ఆగస్టు 16 ( నమస్తే హైదరాబాద్ ):** టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి ఉప్పల్, మేడ్చల్, అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్ చార్జ్ లు మందుముల పరమేశ్వర్ రెడ్డి, వజ్రేష్ యాదవ్, టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి బూపతి రెడ్డి లు కలిసి ఫొటోను అందచేశారు. మహేష్ కుమార్ గౌడ్ ఇటీవల ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గేను, సీఎం రేవంత్ రెడ్డి తో కలిశారు. ఈ అరుదైన ఫొటోను సేకరించి ఫ్రేం కట్టించి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ కు అందచేశారు.

## వెంకట్ సాయి నగర్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పరిశీలించిన కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు



**ఉప్పల్, ఆగస్టు 16 ( నమస్తే హైదరాబాద్ ):** రామంతపూర్ డివిజన్లోని వెంకట్ సాయి నగర్ లో రూ.30 లక్షల వ్యయంతో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను కార్పొరేటర్ బండారు శ్రీ వాణి వెంకట్రావు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా డ్రైనేజీ సమస్యతో ఇబ్బందులు పడుతున్న వెంకట్ సాయి నగర్ ప్రజల ఆవేదనను దృష్టిలో ఉంచుకుని వారికి ఇచ్చిన మాట ప్రకారం పనులను పూర్తి చేశాం. ఇప్పుడు ప్రజలు సంతృప్తిగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకట్ సాయి నగర్ అసోసియేషన్ అధ్యక్షుడు అల్లాడి నిరంజన్ గౌడ్, పడిగం నగేష్, తమ్మాలి రవి, బాలరాజ్ ,నాగరాజ్, మోహన్, భాస్కర్, శంకర్, గిదేష్, చందన్ సింగ్, నిరంజన్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

## వేం నరేందర్ రెడ్డిని కలిసి ధన్యవాదాలు తెలిపిన కాంగ్రెస్ నేతలు

**ఉప్పల్, ఆగస్టు 16 ( నమస్తే హైదరాబాద్ ):** బీసీలకు 42 శాతం విద్య, ఉద్యోగాలలో, రాజకీయ రిజర్వేషన్ల బిల్లుకు చట్టబద్ధత కల్పిస్తూ అసెంబ్లీలో ఆమోదం తెలిపిన నేపథ్యంలో ప్రభుత్వ ముఖ్యసలహాదారు వేం నరేందర్ రెడ్డి ని మున్నూరు కాపు తెలంగాణ రాష్ట్ర యువక మండలి ఉపాధ్యక్షులు, ఉప్పల్ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ఆధ్వర్యంలో నాయకులు కలిసి సత్కరించి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రసిడెంట్ వల్లపు శ్రీకాంత్ యాదవ్,ఎస్ సి సెల్ ఉప్పల్ నియోజకవర్గం అధ్యక్షులు లింగంపల్లి రామకృష్ణ, పంతులూరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా శ్రీ కృష్ణుని పూజలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

### - పాల్గొన్న కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి





**ఉప్పల్, ఆగస్టు 16 ( నమస్తే హైదరాబాద్ ):** మీర్ పేట హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ పరిధిలోని న్యూ నర్సింహనగర్ కాలనీలో ప్రభోద సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా శ్రీ కృష్ణుని పూజలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు . అనంతరం ప్రబోధ సేవా సమితి నిర్వహకులు మాట్లాడుతూ శ్రీ కృష్ణుని వాడ వాడలా పల్లకిపై ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రబోధ సేవా సమితి నిర్వహకులు, సభ్యులు నాయకులు గాజుల శ్రీనివాస్, రమేష్ రాథోడ్, సంతోష్ రావు, శేఖర్ గౌడ్, దండెం నరేందర్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ఓల్డ్ విలేజ్ లో కోటి 50 లక్షల తో సీసీ రోడ్,డ్రైనేజీ నిర్మాణ పనులు

### ౦ పనులను పరిశీలించిన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్, ఆగస్టు 16 ( నమస్తే హైదరాబాద్ )** ఉప్పల్ లోని ఓల్డ్ విలేజ్(భరత్ నగర్)లో 58 లక్షల తో సీసీ రోడ్డు ,92 లక్షలతో డ్రైనేజీ పనులు శనివారం పరిశీలించారు . ఇటీవలనే కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి కాలనీల్లో పర్యటించిన సందర్భంగా సీసీ రోడ్డు,డ్రైనేజీ పనులను చేయిస్తానని హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి, ఏ.ఈ. రాజ్ కుమార్ తో కలిసి ఓల్డ్ భరత్ నగర్ లోని అమృత్ రెడ్డి సంఘం ఏరియాలో జరుగుతున్న పనులను పరిశీలించి సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. త్వరలోనే ఉప్పల్ డివిజన్లోని మిగత ప్రాంతాలలో పెండింగ్లో ఉన్న ఒపెన్ డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణ పనులను కూడా చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు బాకారం లక్ష్మణ్, ఈగా ఆంజనేయులు ముదిరాజ్, భూసం రఘునాథరెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి, రామ్ రెడ్డి, బుర్ర ఈశ్వర్ గౌడ్,వేముల పరమేష్, నల్ల రాజిరెడ్డి, స్వర్ణాకర్, అన్నపురెడ్డి చంద్రారెడ్డి, శివ యాదవ్, బల్ల పరమేష్, ఢిల్లీ చంద్రశేఖర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి,బజార్ నవీన్ గౌడ్, రంగుల శేఖర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## హబ్సిగూడ మలబార్ గోల్డ్ షోరూంలో బ్రాండెడ్ ఆభరణాల ప్రదర్శన

**ఉప్పల్, ఆగస్టు16 ( నమస్తే హైదరాబాద్):** హబ్సిగూడ మలబార్ గోల్డ్ %౦% డైమండ్స్ షోరూంలో "అద్వితీయమైన బ్రాండెడ్ ఆభరణాల ప్రదర్శన" నిర్వహించారు. ఈ ప్రదర్శనలో భాగంగా బంగారం, వజ్రాభరణాలు మరియు జాతి రత్నాభరణాలను ప్రదర్శించారు. ఈ ఆభరణాలు అద్వితీయమైన కళానైపుణ్యతతో, అంతులేని హుందాతనంతో కూడినవి. నగిషీ చెక్కిన ప్రతీ ఆభరణం తయారు చేసిన వారి అనుభవం ఇంకా కళాత్మకతకి నిదర్శనంగా నిలుస్తోంది. ఈ అద్వితీయమైన బ్రాండెడ్ ఆభరణాల ప్రదర్శనని ముఖ్య అతిధులు మెంబెర్స్, ఉన్నత అధికారులు మరియు శ్రేయోభిలాషుల సమక్షంలో మలబార్ గోల్డ్ %౦% డైమండ్స్ టీం ప్రారంభించారు. అద్వితీయమైన బ్రాండెడ్ ఆభరణాల ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణలుగా మలబార్ గోల్డ్ %౦% డైమండ్స్ వారి బ్రాండుల సమాహారం "మైన్" ధ్రువీకరించబడిన వజ్రాభరణాలు, వివాహ మరియు పార్టీ సంబరాల కోసం, "ఎరా" అన్కట్ వజ్రాలతో పొదిగిన విశిష్ట శ్రేణి, "ప్రెష్యా" జాతిరత్నాభరణాల సముదాయం, "ఎత్నిక్స్" హస్తకళా నైపుణ్యతతో తయారైన ఆభరణాలు, "డివైన్" భారతీయ ప్రాచీన సంప్రదాయం వ్యక్తం చేసే ఆభరణాలు ఇంకా చిన్నారుల కోసం "స్టార్లెట్" పిల్లల ఆభరణాలు సమకూర్చారు. ఈ ప్రదర్శన హబ్సిగూడ లో 16 ఆగష్టు నుండి 24 ఆగష్టు, 2025 వరకు నిర్వహించబడుతుంది. ఈ "అద్వితీయమైన బ్రాండెడ్ ఆభరణాల ప్రదర్శన" సందర్భంగా ప్రతి కొనుగోలు పై ప్రత్యేక ఆఫర్లను ప్రకటించారు. రత్నాభరణాల మరియు అన్ కట్ ఆభరణాల తరుగు చార్జీలపై 25% వరకు తగ్గింపు పొందవచ్చునని, 2025 సెప్టెంబర్ 07 వరకు మాత్రమే, షరతులు వర్తిస్తాయి. మలబార్ గోల్డ్ %౦% డైమండ్స్ నిబద్ధతలో భాగంగా తమ వినియోగదారులకు 11 న్యాయమైన వాగ్దానాలను అందిస్తుంది. ఖచ్చితమైన తయారీ ధర, రాళ్ల బరువు, నికర బరువు మరియు ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరల పట్టి, ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ,



పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటప్పుడు బంగారానికి 100 శాతం విలువ మరియు బంగారం మార్పిడిపై శూన్య తగ్గింపు, నూరు శాతం బి.ఐ. ఎస్ హెచ్యుఐడి హాల్ మార్కుతో ధృవీకరించబడిన స్వచ్ఛమైన బంగారం, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28-పాయింట్ల నాణ్యత పరీక్షలు నిర్వహించిన ఐజిఐ మరియు జిఐఎ ధృవీకరించిన వజ్రాభరణాలు, బైబ్యాక్ గ్యారెంటీ, నాణ్యతను తనిఖీ చేయడానికి క్యారెట్ ఎనలైజర్, జీవితకాల నిర్వహణ మరియు బాధ్యతాయుతమైన మూలాల నుండి బంగారం సేకరణ వంటి వాగ్దానాలను అందిస్తుంది.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించిన అంగన్వాడి టీచర్ రామ తార



**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్)** దేవరుప్పుల ధర్మపురం తండ గ్రామంలోని అంగన్ వాడి కేంద్రంలో శనివారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించిన అంగన్వాడి టీచర్ రామ తార, ఈ సందర్భంగా మాట్లాడుతూ, చిన్నారులు కృష్ణుడి గోపిక వేషధారణలో పాల ఉట్ల కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణుడు గొల్ల భామల వేషధారణలో చక్కగా ముస్తాబై నాట్యాలు చేశారు. అనంతరం పోటీ పడుతూ ఉట్టి కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులు కృష్ణుడు రాధ గోపిక వేషధారణలతో అందరినీ ఆలరించాయి. చిన్నారులు చిన్నతనం నుంచి పండగలు సంస్కృతి సంప్రదాయాల పట్ల మక్కువ పెంపొందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## డి.వి.జి ట్రస్ట్ ద్వారా అంత్యక్రియలకు ఆర్థికసాయం



**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి) :**ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉజ్జయిని మహంకాళి నగర్ కాలనీ లో నివసించే రమణయ్య(69) అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి డివిజి ట్రస్ట్ ద్వారా 5,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. అశోక్, రాము, పాండు, ఈశ్వర్, రాంబాబు, రమాచారి కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

# అమరుల సేవలు చిరస్మరణీయం గీతా కార్మికులు చైతన్యం కావాలి

## కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గౌని సాంబయ్య గౌడ్ బుర్ర శ్రీనివాస్ గౌడ్




**ధర్మ సార్ ఆగష్టు 16 నమస్తే హైదరాబాద్** కల్లుగీత కార్మిక సంఘమునకు సేవలందించిన అమరుల సేవలు చిరస్మరణీయమని కల్లుగీతా కార్మికులు చైతన్యం కావాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గౌని సాంబయ్య గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్ లో తెలిపారు. శనివారం ధర్మసాగర్ మండల కేంద్రంలో కల్లుగీత కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో గీతా పారిశ్రామిక సొసైటీ అధ్యక్షులు దంతూరి చంద్ర శేఖర్ అధ్యక్షతన అమరుల యాది గీతా కార్మికుల చైతన్య యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కల్లుగీతా కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గౌని సాంబయ్య గౌడ్, శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి ఉత్సవాలు నిర్వహించారు. అనంతరం మండల అధ్యక్షులు చింత మధు గౌడ్ కల్లుగీతా కార్మిక సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గీతా కార్మికుల కు సేవలందించిన వారిని స్మరించుకునే ఆనవాయితీ కల్లుగీత కార్మిక సంఘానికి ఉందని, సంఘమునకు సేవలందించిన వారిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని వారు కోరారు. గీతా కార్మికులు చైతన్యమై హక్కులను సాధించుకొనుటకు ఉద్యమించాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. అనంతరం గీతా కార్మికుల చైతన్య యాత్రను జిల్లా అధ్యక్షులు గౌని సాంబయ్య గౌడ్ జెండా ఊపి ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ సలహాదారులు రాజేందర్ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు కాసగోని రవి, మండల మాజీ అధ్యక్షులు ఏరుకొండ రాజు, మాజీ ఉపాధ్యక్షులు చిర్ర పైడాద్రి, చింత కుమార్, కాజీపేట మండల అధ్యక్షులు బండి రంజిత్, ప్రధాన కార్యదర్శి మాచర్ల విజయ్ కుమార్, కాజీపేట మండల మాజీ ప్రధాన కార్యదర్శి గడ్డం వీరేశం, సీనియర్ నాయకులు గడ్డం యాదగిరి, ధర్మసాగర్ మండల ప్రధాన కార్యదర్శి విజేందర్, అశోక్, మాచర్ల నాగరాజు, జనగాని నాగరాజు, సట్ల రమేష్, వెంకటయ్య, రాజు, కల్లెపు సమ్మయ్య, రవి, కల్లెపు వీరస్వామి గీతా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో జి.ఎచ్.ఎం.సి అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయండి

## ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలి కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి ):** గత రెండు రోజులనుండి కురుస్తున్న భారీ వర్షాలతో 124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉషముళ్ళపూడి ప్రధాన రహదారిలో ఎల్లమ్మ చెరువు పెట్రోల్ బంక్ వద్ద మ్యాన్ హోల్స్ నుండి వరద నీరు పొంగి రోడ్డు మీద ప్రవహించడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్న విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ సమస్యను జి.ఎచ్.ఎమ్.సి ఇంజినీరింగ్, జలమండలి మరియు హైడ్రా అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతు ఎల్లమ్మ చెరువు ప్రక్కనుండి పదరహారు ఫీట్ల డ్రైన్ పైప్ లైన్ నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో డ్రైనేజీ పైప్ లైన్ డ్యామేజ్ అయ్యి సమస్య ఏర్పడిందని అన్నారు. ఇప్పటికే ఇటాచి యంత్రంతో మరమ్మత్తు పనులు ప్రారంభించారని అన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా రోడ్ల పైకి పొంగుతున్న నీటి ప్రవాహాన్ని వెంటనే నిలిపివేసి సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు తెలియచేసారు. ప్రధాన రహదారి కావడంతో వాహనదారులకు ఇబ్బంది కలగకుండా, ట్రాఫిక్ నిలిచిపోకుండా నివారణ చర్యలు చేపట్టి, వరద నీటి ప్రవాహాన్ని రోడ్డు పైకి రాకుండా నివారించాలని జి.ఎచ్.ఎం.సి సిబ్బందిని ఆదేశించారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఎటువంటి ఇబ్బందులు కలిగిన,(ఎలక్ట్రికల్, రోడ్డు, డ్రైనేజీ, మంచి నీటి) సమస్యలు ఎదురైన, వెంటనే సంబంధిత అధికారులకు గాని, మాకు గాని, మా కార్యాలయంను గాని సంప్రదించాలని తెలియచేసారు. అదేవిధంగా వర్షాలను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని , జి హెచ్ ఎం సి అధికారులు మరియు మాన్ సున్ ఎమర్జెన్సీ టీమ్స్ , డిజాస్టర్ మేన

# నాళాల అభివృద్ధికి నిధులు కేటాయించినా పనుల్లో జాప్యం ఎందుకు

## అధికారుల పై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు.





నమస్తే హైదరాబాద్ (కుకట్పల్లి) :శనివారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు రంగదామును చెరువు వద్ద నుంచి (%×ఞూ%) కూకట్ పల్లి బస్ డిపో వద్ద వరకు నిర్మితమవుతున్న నాలా పనులను పరిశీలించారు. గత ప్రభుత్వంలో కేటీఆర్ ఎన్ హెచ్ డి బి నిధులు కేటాయించగా సున్నం చెరువు నుండి మైసమ్మ చెరువు వరకు కామనీ చెరువు నుండి ముళ్ళ కత్వా చెరువు వరకు నాల వాల్ నిర్మాణం కొరకు నిధులు కేటాయించినా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆరోపించారు. స్థానిక కార్పొరేటర్లు ఇరిగేషన్ మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు విన్నపాలు విన్నవించినా స్పందించకపోవడం బాధాకరమని ఎమ్మెల్యే అన్నారు. హైడ్రా అధికారులు కూల్చిపోవడం తప్ప ఆపై వచ్చే సమస్యలకి పరిష్కారం లేకుండా పోతుందని అన్నారు. గత ప్రభుత్వంలో కట్టిన రిటర్నింగ్ వాల్స్ వల్లనే ఇప్పుడు సేఫ్ జోన్ లో ఉన్నామని ఎం ఎల్ ఎ తెలిపారు. వర్షాలు వచ్చినప్పుడు హడావుడి చేసే అధికారులు కాస్త ముందుచూపుతో స్థానిక ప్రజా ప్రతినిధులతో చర్చించి సమస్య రాకుండా చూడాలని తెలిపారు.

ఇప్పటికే 103 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసి రెండున్నర ఏళ్ళు గడుస్తున్నా పనుల్లో ఎందుకు జాప్యం చేస్తున్నారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అధికారులతో ఆయన మాట్లాడుతూ పనులు త్వరగా పూర్తి చేయాలని అలాగే నాణ్యత విషయంలో రాజీ పడవద్దని సూచించారు. ఏదైనా ఇబ్బంది ఉన్నయెడల తనను సంప్రదించాలని, ఇప్పటికే చాలా ఆలస్యమైందని దీనివల్ల స్వాన్ లేక్ అపార్ట్మెంట్ పరిసర ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అందువలన వీలైనంతవరకు త్వరగా నాణ్యతతో పనులు పూర్తి చేయాలని కోరారు

# నిరుపయోగంగా హాస్టల్ భవనాలు




తనకల్లు, ఆగస్టు 16మండలకేంద్రానికి సమీపంలో రాచువారిపల్లికి వెళ్లే రహదారిలో రోడ్డుకు ఆ రువైపుల ప్రభుత్వం వివిధ హాస్టల్ భవనాలను నిర్మించింది. బీసీ బాలికల, ఎస్సీ బాలిక, బాలుర, ఎస్టీ బాలుర హాస్టళ్లను రూ. కోట్లు ఖర్చు చేసి గతంలో నిర్మించారు. వాటికి ప్రహరీ నిర్మించి, గేట్లు ఏర్పాటు చేయడంతో పాటు పూర్తి మౌలిక వసతులు ఏర్పాటు చేశారు. దీంతో మండలం నుంచే కాకుండా నల్లచెరు వు, అమడగూరు, గాండ్లపెంట, నంబులపూలకుంట నుంచి, సమీప అన్నమయ్య జిల్లాలోని మొలకలచెరువు, పెద్దతిప్పసముద్రం, తంబళ్లపల్లి, బురకాలయకోట, ప్రాంతాల నుంచి వందలాది మంది బాల బాలికలు ఈ హాస్టల్లో సీట్లు సంపాదించి, చదువుకునే వారు. అయితే ఉన్న ట్లుండి హాస్టల్‌ల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిపోవ డంతో పదేళ్ల క్రితం ఎస్సీ బాలుర హాస్టల్‌ను మూసివేశారు. క్రమంగా ఎస్సీ బాలికల, ఎస్టీ బాలుర హాస్టల్‌ను మూసివేశారు. గత యేడాది వరకు కొనసాగిన బీసీ బాలికల హాస్టల్‌ను ఈ యేడాది మూసివేశారు. దీంతో రూ. కోట్ల విలువ చేసే ప్రభుత్వ భవ నాలు ఖాళీగా ఉన్నాయి. అవి కాస్త చట్టవ్యతిరేక కార్య కలాపాలకు కేంద్రా లుగా మారిపోయాయని ఆ దారి వెంట వెళ్లే పలు గ్రా మాల ప్రజలు వాపోతున్నారు. రూ. కోట్లు విలువ చేసే భవనాలను అలా గాలికొదిలేసి, కొత్త భవనాల నిర్మాణంలో ప్రభుత్వం నిమగ్నమండం ఎందుకో అర్థంకావ డం లేదని అంటున్నారు. తనకల్లు గ్రామ సచివాల యం-1ని చాలీచాలని భవనంలో, సచివాలయం -2ను అద్దె భవనంలో నిర్వ హిస్తున్నారు. వృ?థాగా పడి ఉన్న ప్రభుత్వ భవనాలను ఉ పయోగించుకోకుండా... అధికారులు ఇలా ఎందుకు నిర్వహిస్తున్నారో అని ప్రశ్నిస్తున్నారు. చిన్న చిన్న మండలాల్లో సైతం హాస్టళ్లు కొనసాగు తుండగా, జిల్లాలోనే అది పెద్ద మండలంగా పేరున్న తనకల్లులో ఒక్క హాస్టల్ కూడా కదిరిలో నిర్వహిస్తున్న ఎస్టీ బాలికల కళాశాలకు కానీ ఉపయోగించాలని ప్రజలు కోరుతున్నారు.

# శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో పాల్గొన్న కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్.



**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):** శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా కూకట్పల్లి కమలప్రసన్న నగర్ కాలనీ లోని ఇస్కాన్ టెంపుల్ లో ఘనంగా నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు ముఖ్యఅతిధిగా 124 ఆల్విన్ కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని భక్తులందరితో కలిసి అభిషేకాలు అర్చనలతో హరే రామ హరే కృష్ణ సంకీర్తనలతో స్వామి వారిని ప్రార్ధించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ యశోదా శ్రీకృష్ణుని ఆశీర్వాదం ఎల్లవేళలా మనందరిపైన ఉండాలని కోరుకుంటూ, ప్రజలందరికీ శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలియచేసారు. కృష్ణాష్టమి పండుగను అత్యంత సుందరంగా మరియు ఘనంగా నిర్వహించిన కూకట్పల్లి ఇస్కాన్ ఆలయ పెద్దలకు అభినందనలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి ఇస్కాన్ టెంపుల్ ప్రెసిడెంట్ మహా శ్రీంగదాస్ మరియు జై శ్రీకృష్ణ ప్రభుజి, శ్రీవాణి మాతాజీ, భారతి మాతాజీ, అనిల్ ధీరజ్ ప్రభుజి, అచ్యుత ప్రభుజి, సునీల్ రాటి ప్రభుజి, సాధన భక్తి మాతాజీ, డి.నరసింహులు, పోశెట్టిగౌడ్, రాములు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలు అందించి బెస్ట్ అవార్డు అందుకున్న ఎస్సై సృజన్ కుమార్ కు శాలువాతో సన్మానం



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండల పోలీసు అధికారి ఎస్సై సృజన్ కుమార్ కు శుక్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన బెస్ట్ ఎంప్లాయ్ అవార్డు వచ్చినందుకు శనివారం ఎస్సై సృజన్ కుమార్ కు శాలువా కప్పి అభినందనలు తెలిపిన జనగాం జిల్లా విజయ డైరీ చైర్మన్ కాసారాపు ధర్మారెడ్డి ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇనుముల నాగరాజు, శివరాత్రి యాదగిరి, బుర్ర ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

హాజీపూర్, ఆగస్టు16 వాతావరణ సూచన ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రజారక్షణ కోసం అధికార యంత్రాంగం చర్యలు తీ సుకుంటుందని, భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉం డాలని కుమార్ దీపక్ అన్నారు. శనివారం హాజీపూర్ మండలంలోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును సందర్శించి ప్రాజెక్టు వివరాలను నీటి మట్టాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాబో యే 24 నుంచి 36 గంటల వరకు భారీ నుంచి అతిభారీ వర్ష సూచన ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. శనివారం మంచిర్యాల జిల్లాలో రెడ్ అలర్ట్ ఆదివారం ఆరేంజ్ అలర్ట్ ఉంటుందని ప్రజా రక్షణ దిశగా అదికార యంత్రాంగం పూర్తి స్థాయిలో చర్యలు చేపడుతుందన్నారు. పజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా లో తట్టు వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తర లించి పునరావాసం ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నా మని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న భవనాల్లో నివసించేవారిని వెంట నే తరలించాలని వాగులు, నదులు, ఉధృతంగా ప్రవహించే సమ యంలో ప్రజలను, వాహనదారులను అటువైపుగా వెళ్లకుండా సిబ్బం దితో కలిసి తగు చర్యలు చేపట్టామని తెలిపారు. ప్రజల తక్షణ సా యం కోసం జిల్లా కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అత్యవసర సాయం కోసం08736-250501 నంబర్‌కు ఫోన్ చేస్తే 24గంటలు అందుబాటులో ఉంటున్నామని తెలిపారు. జిల్లాలో 90 మంది సభ్యులతో కూడిన ఎండీఆర్ఎఫ్ బృంధాలు రక్షణ పరిక రాలతో తక్షణ సాయం కోసం సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.



## వేల్పుల రవికుమార్ జన్మదిన సందర్భంగా వృద్ధుల సేవ ఆశ్రమంలో అన్న ప్రసాద వితరణ




**ఘట్కేసర్ ఆగస్టు 16 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఘట్కేసర్ అధ్యక్షులు లయన్ సారా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో లయన్ వేల్పుల రవికుమార్ యాదవ్ గారి జన్మదిన పురస్కరించుకొని రాంపల్లిలోని ఎల్డర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వృద్ధుల శ్రీనివాసరావు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.అన్న ప్రసాద్ వితరణలో వేల్పుల రవికుమార్ భార్య శ్రీమతి అనురాధ, కుమారులు సూర్యప్రకాశ్, చంద్ర ప్రకాష్, మరియు లయన్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడిపల్లి లైన్స్ క్లబ్ అధ్యక్షులు వేముల కేశవ నాదం గౌడ్ విచ్చేశారు.

రవికుమార్ మాట్లాడుతూ నాకు సహకరించిన లయన్స్ క్లబ్ మెంబర్లకు, అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ కి, వేముల కేశవానందం గౌడ్ కి, వృద్ధ ఆశ్రమం యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రమోద్ గుప్త, సన్నిధి కృష్ణ ప్రసాద్, బచ్చు నగేష్ గుప్త, రేసు లక్ష్మారెడ్డి, హిమబిందు, బోగలక్ష్మి, మమతా శర్మ, సగ్గు వేణుమాధవ్, శారదకు పాల్గొన్నారు.

## డ్రైనేజీ నీటి సమస్య పరిష్కారం అయ్యేలా చూసిన కాంగ్రెస్ యువ నేత గాదె శివ చౌదరి






**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):** వర్షాల కారణంగా ఉప్పొంగిన నాలాల డ్రైనేజీ నీరు రోడ్డుపై ప్రవహిస్తూ, దుర్వాసన కారణంగా గోపాల్ నగర్,శిల్ప లేఅవుట్ ప్రజల ఇబ్బందులను గుర్తించి తక్షణమే జిహెచ్ఎంసి వాటర్ వర్క్స్ అధికారులను సంప్రదించి సమస్య పరిష్కారం అయ్యేలాగా కృషి చేసిన కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నేత గాదె శివ చౌదరి. 10 నిమిషాల్లోనే సమస్యను పరిష్కరించిన జిహెచ్ఎంసి వాటర్ వర్క్స్ అధికారులు, సిబ్బందికి యువనేత శివ చౌదరి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు

## సిఐ టి వెంకటేశ్వర్లు, ఎస్సై బి వేమన లను మర్యాదపూర్వకంగా కలిసిన జర్నలిస్టు లు

**నమస్తే హైదరాబాద్ :** 79 వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ఒంగోలు పెరేడ్ గ్రౌండ్లో జరిగిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీఆర్ దామోదర్ చేతులమీదుగా ఉత్తమ సేవా అవార్డు అందుకున్న సీఐ టి వెంకటేశ్వర్లు, ఎస్సై ఈ వేమన లను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేసిన జర్నలిస్టులు......

# పీస్ మీటింగ్ నిర్వహించిన పోచారం ఎస్ హెచ్ ఓ రాజు

**ఘట్కేసర్ ఆగస్టు 16 (నమస్తే హైదరాబాద్)**మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్లో రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు, టి సి పి ఆదేశాల మేరకు డి జే ఆపరేటర్లు, కాలనీ అధ్యక్షులతో మీటింగ్ నిర్వహించడం జరిగింది. రాబోయే వినాయక చవితి పండుగ సందర్భంగా డీజేలకు అనుమతి లేదని, వినాయక మండపాల దగ్గర, వినాయక ఊరేగింపులో డీజేలు నిషేధం విధించడం జరిగిందని, ఉల్లంఘించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అని అన్నారు. సౌండ్ పొల్యూషన్ 50 డేస్ కన్నా ఎక్కువ ఉండొచ్చు, వాటిని సీజ్ చేస్తామని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా 24 గంటలు మా పోలీసులు విధి నిర్వహణలో ఉంటారని. వినాయక ఉత్సవాల్లో పాల్గొని భక్తులు, ప్రజలందరూ మాత సహకరించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సైలు, పోచారం మున్సిపాలిటీ ప్రజలు పాల్గొన్నారు.



# నూతంగి వారి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బోండా ఉమ, దారపనేని

**నమస్తే హైదరాబాద్ :** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామపంచాయతీ వాస్తవ్యులు నూతంగి వెంకట నరసింహారావు ,లక్ష్మి కుమారులు నందన్ చౌదరి, నిఖిల్ చౌదరి నూతనంగా నిర్మించిన గృహంలో గృహప్రవేశం చేసి శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. ఈ వ్రతం లో విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని నూతంగి వెంకట నరసింహారావు కుటుంబ సభ్యులను అక్షింతలతో ఆశీర్వదించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయవాడ శ్రీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నూతంగి వెంకట నారాయణ దంపతులు, తూర్పు కోడిగుడ్లపాడు మాజీ సర్పంచ్ దారపనేని జనార్దన్ రావు అండ్ బ్రదర్స్, మోపాడు తెలుగుదేశం పార్టీ నాయకులు గుర్రం వెంకటేశ్వర్లు, దారపనేని చిన చెన్నయ్య, తిరివీధి కేశవరావు, హరికృష్ణ, గుర్రం రామసుబ్బారావు, దేవరపు మాల్యాద్రి, గోగినేని వెంకటేశ్వర్లు, మిరియం సుబ్బరాయుడు అండ్ బ్రదర్స్, చెనికల మహేష్ అండ్ బ్రదర్స్, మానం మల్లికార్జునరావు అండ్ బ్రదర్స్ నూతంగి వారి కుటుంబ సభ్యులు, దేవరపు కుటుంబ సభ్యులు, దారపనేని కుటుంబ సభ్యులు, తిరి వీధి కుటుంబ సభ్యులు,గడుపూటి కుటుంబ సభ్యులు, గడ్డం కుటుంబ సభ్యులు బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొని నూతంగి నరసింహారావు కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు.



# కృష్ణాష్టమి వేడుకలలో పాల్గొన్న ముదినేపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు రామిశెట్టి సత్యనారాయణ



**నమస్తే హైదరాబాద్ :** కృష్ణాష్టమి వేడుకలలో పాల్గొన్న ముదినేపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు రామిశెట్టి సత్యనారాయణ ముదినేపల్లి మండలం అల్లూరు గ్రామం లో..శ్రీ కృష్ణాష్టమి మొదటి వార్షికోత్సవ వేడుకలలో ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం ఏం.పీ.పీ. సత్యనారాయణ మాట్లాడుతూ...వేణు మాధవుడు లోకానికి గురువు. గీతను బోధించి లోకంలో ఉండే ప్రతి ఒక్కరికీ దారి చూపారు. చిన్నతనంలో కన్నయ్య అల్లరి పిల్లాడుగా.. తన చిలిపి చేష్టలతో జీవిత పరమార్థాన్ని వివరించాడు. వెన్న దొంగగా మారి గోపికలతో పాటు అందరి మనసులను దోచుకున్నాడు. అంతేకాదు గోప బాలకుడిగా, అసురసంహారిగా, ధర్మ సంరక్షకుడిగా ఎన్నో పాత్రలు పోషించారు. కన్నయ్య ఎన్ని పాత్రలు పోషించినా అంతా లోక కళ్యాణం కోసమే. అందుకే కన్నయ్యను అందరు బాగా ఇష్టపడతారు అని అన్నారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర ముదిరాజ్ విభాగం అధ్యక్షులు కోమటి విష్ణువర్ధన్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు (అల్లూరు సర్పంచ్ ) శీలం రామకృష్ణ, బొమ్మినంపాడు. మాజీ పీ.ఏ.సీ.ఎస్. చైర్మన్ యర్ర శ్రీరాములు, మరియు గ్రామ వై.ఎస్.అర్.సీ.పీ. నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## విప్లవాత్మక నిర్ణయాలుతో దేశాన్ని అభివృద్ధి వైపు నడిపించిన మహానేత వాజ్ పేయ్

**నమస్తే హైదరాబాద్ :** విప్లవాత్మక నిర్ణయాలుతో దేశాన్ని అభివృద్ధి వైపు నడిపించిన మహానేత వాజ్ పేయ్ అన్న కోటపోలు కృష్ణలి పరిణతి చెందిన రాజకీయ నైపుణ్యంతో, విప్లవాత్మక నిర్ణయాలతో దేశాన్ని అభివృద్ధి వైపుగా నడిపించిన నాయకుడు "భారత రత్న " మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి వర్ధంతి సందర్భంగా బిజెపి ముదినేపల్లి మండల పార్టీ కార్యాలయంలో మండల బిజెపి నాయకులు నివాళులు అర్పించారు.

కొబ్బరి నీరు లాంటి సుమధురమైన పలుకులు,అందరిని కలుపుకుని వెళ్లే తత్వం,బహు ముఖ ప్రజ్ఞాశాలి,ఎవరిని నొప్పించిన నైజం, సమైక్యంగా సాగాలనే తపన, ప్రతి అడుగులోనూ పార్టీ ముద్ర, అధికారులకు స్వేచ్ఛ, అద్వితీయమైన పరిపాలనా దక్షత,అద్భుతమైన విదేశాంగ విధానం, దేశం గర్వించదగ్గ ఉత్తమ పార్లమెంటేరియన్ ... ఈ సుగుణాలకు చిరునామా అజాత శత్రువు "భారత రత్న" మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బిహారి వాజ్ పేయి అని,వాజ్ పేయి జీవితం ఆసాంతం నైతికత, నిస్వార్థ ఆలోచనలకు పట్టం కట్టారు,పదవి కోసం కాకుండా ప్రజా శ్రేయస్సు కోసం జీవితాన్ని ధార పోసిన పరమ దేశ భక్తుడు అని,ఈనాటి యువతరానికి వాజ్ పేయి ఆదర్శం అని తెలిపారు.




ఈ కార్యక్రమంలో కోటప్రోలు కృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు బి.బి.వి.నరసింహారావు, సత్యవోలు నాగలక్ష్మి, కొల్లిపర నాగరాజు , వత్తుమిల్లి ప్రసాద్, అడుసుమిల్లి సాయి, మొవ్వ ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు

## రైతులను ఆదుకుంటాం భాష్యం జగదీష్


**నమస్తే హైదరాబాద్ :** అమరావతి మండలంలోని వరదల వల్ల నష్టపోయిన పంట పొలాల రైతులను ఆదుకుంటామని అమరావతి మండల నరుకుళపాడు సొసైటీ చైర్ పర్సన్ భాష్యం జగదీష్ శనివారం అన్నారు ప్రభుత్వం దృష్టికి నష్టపోయిన రైతులు యొక్క పంట పొలాల వివరాలను తీసుకెళ్తామని తెలిపారు గౌరవ ఎమ్మెల్యే గారి దృష్టికి సమస్యను వివరిస్తామని న్యాయం చేసే విధంగా చూస్తామని తెలియజేశారు





**నమస్తే హైదరాబాద్ :** వినుకొండ పట్టణం లోని నిర్మల గర్ల్స్ హై స్కూల్ నందులి ఉపాధ్యాయురాలు శ్రీమతి కొండ్రు ఝాన్సీ లిఉద్యోగ విరమణ కార్యక్రమం లోలిప్రభుత్వ చీఫ్ విప్ జీ.వి. ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శ్రీమతి ఝాన్సీ గారు విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో చేసిన సేవలను జీవి కొనియాడారు. ఆమె ఎంతో మంది విద్యార్థులకు మార్గదర్శకురాలిగా నిలిచిందని ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల సిబ్బంది,నాయకులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న... ఆకుపాటి వెంకటేష్



**నమస్తే హైదరాబాద్ :** పామూరు పట్టణంలోని మద్దిశెట్టి వెంకటేశ్వర్లు కుమార్తె వెంకట భువన వివాహ వేడుకలో ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్, టీడీపీ నాయకులు నీరుకట్టు రసూల్, ఇండ్ల నరసింహ రావు , పుప్పాల రాంమూర్తి తదితరులు పాల్గొని నూతన వధువును ఆశీర్వదించారు.

## పాలపర్తి వెంకటేశ్వర్లు సన్మానించిన టిడిపి శ్రేణులు




**నమస్తే హైదరాబాద్ :** పామూరు మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆఫీసు నందు చైర్మన్ ఉప్పలపాటి హరిబాబు ఆధ్వర్యంలో నూతనముగా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గాఎన్నికైన పాలపర్తి వెంకటేశ్వర్లు ని టిడిపి శ్రేణులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మెంటా నరసింహారావు, తడికమల్ల సుబ్బారావు,తోటా రవికుమార్, కొండ నరసింహులు, నీటి సంఘం అధ్యక్షుడు పాలపర్తి రమణయ్య, గుత్తికొండల రావు, జనసేన నాయకులు డైరెక్టర్ ఎలమందల రహీముల్లా తదితరులు పాల్గొన్నారు.

## కాకుమాని వారి వివాహ వేడుకలో.. ఉప్పలపాటి, వరికూటి చిరంజీవి

**నమస్తే హైదరాబాద్ :** పామూరు పట్టణంలోని కాకుమాని వారి వివాహ వేడుకలలో నూతన వధువు హర్షిని సింగల్ విండో చైర్మన్ ఉప్పలపాటి హరిబాబు, రియల్టర్ వరికూటి చిరంజీవి, హాస్పిటల్ చైర్మన్ నర్సింగ్ సాంబయ్య, బూతు ఇంచార్జ్ తోట రవికుమార్ , పువ్వాడివెంకటేశ్వర్లు (బిల్డర్) తదితరులు పాల్గొని ఆశీర్వదించారు.



## పెద్దవడుగూరు గంగమ్మ గుడి వద్ద ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు!!





**నమస్తే హైదరాబాద్ :** మండల కేంద్రంలోని గంగమ్మ గుడి వద్ద కృష్ణాష్టమి వేడుకలు శ్రీకృష్ణుని ప్రత్యేక అలంకారాలు ఏర్పాటు చేసి వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా వేద పండితులు మాట్లాడుతూ కృష్ణుడు పుట్టినరోజునే శ్రీకృష్ణ జన్మాష్టమిగా జరుపుకుంటాము. అని ఈ పర్వదినాన్నే శ్రీకృష్ణ జన్మాష్టమి, గోకులాష్టమి, కృష్ణాష్టమిగా వేడుకలు నిర్వహిస్తారు. అష్టమి రోహిణి అని కూడా పిలుస్తారు. దేసవ్యాప్తంగా ఈ పండుగను వైభవంగా జరుపుకుంటారు. ప్రతీ ఏటా శ్రావణ మాసంలో కృష్ణాష్టమి నిర్వహిస్తారని కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించడం వల్ల వారి జీవితంలో వెలుగులు నింపుతాయన్నారు అనంతరం కృష్ణాష్టమి సందర్భంగా చిత్రపటాన్ని ఊరేగింపు చేశారు యూత్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం కార్యక్రమం చేసారు.కమిటీ పెద్దలువిఈశ్వర్ రెడ్డి, వై ఆదినారాయణ, బి శ్రీనివాసులు, వై రాజగోపాల్, ఏ రాజశేఖర్. టి రామకృష్ణ ఏం శేఖర్, టి రమేష్, వై రమేష్, పవన్, పి సురేష్, హరికృష్ణ, టీ రంగనాయకులు, పి సురేష్, జి నాగ శేఖర్, శివకృష్ణ, శివ, రమేష్, శీను,రమణ, రాము, నాగేష్, తదితరు పాల్గొన్నారు,



## వాక్ ఫర్ జీసస్ మినిస్ట్రీ వ్యవస్థాపకుడు సువర్ణ బాబు

**నమస్తే హైదరాబాద్ :** చాట్రగడ్డ పాడు యానాదుల బొగ్గులు బట్టి దగ్గర వృద్ధులు, వికలాంగులు, విధవరాండ్లు, వాక్ ఫర్ జీసస్ మినిస్ట్రీస్ ఫౌండర్ అయినటువంటి కె, సువర్ణ బాబు రొడ్డ కోటిరెడ్డి ఆధ్వర్యంలో ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవ సందర్భంగా పేదలకు చీరల పంపిణీ చేసి ఉన్నారు, కోటి రెడ్డి మాట్లాడుతూ ఇలాగ పేదలను ఆదుకోవడం వారు అవసరతను తీర్చుటకు వాక్ పర్ జీసస్ మినిస్ట్రీ అధినేత కే, సువర్ణ బాబు మంచి కార్యక్రమాలు చేస్తూ ప్రభువైన ఏసుక్రీస్తు ప్రేమను చాటుతున్నాడు, తనకున్న దానిలో పేదలని ఆదరిస్తూ, క్రీస్తు ప్రేమను చాటుతున్న, అతన్ని, అతని కుటుంబాన్ని, అతను పరిచర్యను, తాను మినిస్టర్ ని దేవుడు ఎల్లవేళలా ఆ కుటుంబాన్ని, కాపాడుగాక,

## సిమెంట్ రోడ్డును ప్రారంభించిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవి



**నమస్తే హైదరాబాద్ :** వినుకొండ పట్టణం లిరైలుపేట 1 లైన్ నందు నూతన సిమెంట్ రోడ్డునులిప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు గారు ప్రారంభించారు ఈ రోడ్డు నిర్మాణం వల్ల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం లభిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు నాయకులు, అధికారులు, మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళా సాధికారితే ధ్యేయం మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి,



**నమస్తే హైదరాబాద్ :** పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలో మహిళల సాధికారతే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఉద్ఘాటించారు. శనివారం పట్టణంలో ఓ కళ్యాణ మండపంలో పూజిత మహిళా సోసైటీ ద్వారా శిక్షణ పొందిన మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు, బ్యూటిషియన్ కిట్లు పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే జూలకంటి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శిక్షణలో ఎంపిక చేసిన మహిళలకు, యువతులకు సంస్థ ద్వారా ఉచితంగా అందించే కుట్టు మిషన్ లను, బ్యూటిషియన్ కిట్లను ఆయన చేతులమీదిగా అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అతివల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుడుతోందని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు మహిళా సంక్షేమమం కోసం పెద్దపీఠ వేస్తున్నారని ఆయన వెల్లడించారు. మహిళ ఆర్థిక స్వావలంబనకు పాటుపడుతున్న పూజిత మహిళా సోసైటీ నిర్వాహకులను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో పూజిత మహిళా సోసైటీ అధ్యక్షురాలు కోటేశ్వరి, పలువురి టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



**నమస్తే హైదరాబాద్ :** లక్ష్మీనరసింహరాయ సహకార సొసైటీ బ్యాంకు నందు ఘనంగా జండా వందన కార్యక్రమం ముదినేపల్లి మండలం పెదపాలపర్రు గ్రామంలో లక్ష్మి నరసింహ రాయ సహకార సొసైటీ బ్యాంకు నందు నూతన చైర్మన్,డైరెక్టర్స్ పాలకవర్గం ఆధ్వర్యంలో సొసైటీ చైర్మన్ బొప్పన నరసింహారావు,డైరెక్టర్ పల్లపోతు ప్రసాద్ తెలుగు దేశం పార్టీ నాయకులు,సొసైటీ ఉద్యోగ సిబ్బంది సమక్షంలో జెండావందనం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా బి.జే.పీ.పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.బి.వి.నరసింహారావు పాల్గొన్నారు ఎందరో మహానుభావుల త్యాగఫలం చేసారని బ్రిటీష్ పరిపాలన చేరనుండి బానిసబ్రతుకులకు చేరామగీతం పాడి భారతదేశం లో కులమతాలకు అతీతంగా స్వేచ్ఛ,స్వాతంత్ర్యం కల్పించారని ఈ జాతీయ జెండా కార్యక్రమం నా చేతులమీదుగా నిర్వహించటం ఆనందం గా ఉందని,సొసైటీ చైర్మన్ బొప్పన నరసింహారావు అన్నారు

## గొప్ప మనసున్న పొగాకు బోర్డు ఉద్యోగి శరత్ సేవలు భేష్..

### శరత్ సేవలు అభినందనీయం! ఏఎస్ ఎం. కిరణ్



**నమస్తే హైదరాబాద్ :** పట్టణం లోని కనిగిరి రోడ్డు లో ఉన్న పొగాకు బోర్డ్ ఉద్యోగి వెల్లటూరి శరత్ బాబును స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా బోర్డ్ సిబ్బంది దుశ్యాలువా కప్పి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో 26వ పొగాకు బోర్డు వేలం కేంద్రం నిర్వహణ అధికారి ఏం.కిరణ్ మాట్లాడుతూవెల్లటూరి శరత్ బాబు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి యే గాక సామాజిక స్పృహ మానవీయ విలువలు మేళవించిన గొప్ప వ్యక్తని పలువురు కొనియాడారు. శరత్ బాబు 100 మార్లుకు పైగా రక్తదానం చేసి అనేకమంది ప్రాణాలు కాపాడారన్నారు. ఇలాంటి ఉన్నతులను సత్కరించుకోవలసిన అవసరం అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీలకు నిజమైన స్వాతంత్ర్యం ఎప్పుడు చిన్నారావు



**నమస్తే హైదరాబాద్ :** భారతదేశానికి స్వాతంత్రం వచ్చింది కానీ ఎస్సీ ఎస్టీలకు పీడత ప్రజలకు ఇంకా నిజమైన స్వాతంత్రం రాలేదని భారతీయ హిందుస్థాన్ జనతా పార్టీ అధ్యక్షులు గొర్రె ముచ్చు చిన్నారావు శనివారం అన్నారు భారత రాజ్యాంగం రచించిన అంబేద్కర్ చట్టసభల్లో రిజర్వేషన్లతో ఎస్సీ ఎస్టీలకు అవకాశం కల్పిస్తే నేడు రాజకీయ పార్టీలు కనీసం ప్రతిపక్ష హోదా కూడా ఎస్సీ ఎస్టీలకు ఇవ్వట్లేదని చిన్నారావు ఆవేదన వ్యక్తం 175 సీట్లలో 36 సీట్లు రిజర్వ్ అయినవని 36 ఎమ్మెల్యే సీట్లు మావేనని ఆయన అన్నారు మా సీట్లు మాకు కావాలని మా ఎమ్మెల్యేలు మాకు కావాలని మాకు ప్రతిపక్ష హోదా ఇవ్వాలని తెలిపారు



## ఉప్పల్‌లో దారుణం.. ఐదేళ్ల బాలుడిపై అత్యాచారం.. ఆపై హత్య!

హైదరాబాద్, ఆగస్ట్ 16: ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రామంతపూర్ కేసీఆర్ నగర్‌లో దారుణం చోటు చేసుకుంది. మనోజ్ పాండే(5) అనే ఐదేళ్ల బాలుడు దారుణ హత్యకు గురయ్యాడు. కమర్ అనే వ్యక్తి ఈ హత్య చేసినట్లు తెలుస్తుంది. బాలుడు మనోజ్ పాండే (5) ఈనెల 12న కనబడకుండా పోవడంతో ఉప్పల్ పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదైంది. అయితే కనబడకుండా పోయిన బాలుడు అనూహ్యంగా మృతి చెందికనిపించాడు. ఇందుకు సంబంధించిన వివరాలు పోలీసులు వెల్లడిస్తూ.. ఛత్తీస్‌గఢ్ కు చెందిన ఈశ్వర్ పాండే, పులేశ్వరి పాండే దంపతులకు ముగ్గురు సంతానం. ఇద్దరు ఆడ పిల్లలు పూనం(10), గడియ(8) ఒక బాలుడు మనోజ్ పాండే(5) ఉన్నారు. కుటుంబ సమేతంగా రామంతాపూర్‌లోని కేసీఆర్ నగర్‌లో ఉంటున్నారు. అక్కడే టింబర్ డిపోలో ఈశ్వర్ పాండే పనిచేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. అదే టింబర్ డిపోలో బీహార్ కు చెందిన కమర్ అనే మరో వ్యక్తి కూడా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో ఆగస్ట్ 12న బాలుడు మనోజ్ పాండే కిడ్నాప్ అయ్యాడు. బాలుడిని కమర్ కిడ్నాప్ చేసినట్లు పోలీసులకు తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. పోలీసులు సమీపంలోని సీసీ ఫుటేజీని పరిశీలించగా.. బాధిత కుటుంబానికి సమీపంలో ఉంటున్న బిహార్‌కు చెందిన కమర్ అనుమానాస్పదంగా కనిపించాడు. అదుపులోకి తీసుకొని విచారించగా అసలు సంగతి వెలుగులోకి వచ్చింది.

# కొట్టుకుపోయిన జలాలపురం కంభంపాడు రోడ్డు



**నమస్తే హైదరాబాద్ :** ఇటీవల పెదకూరపాడు మండలంలోని జలాలపురం నుండి కంభంపాడు వెళ్లే రోడ్డు భారీ వర్షాల కారణంగా వచ్చిన వరదలతో కొంతమేర పూర్తిగా కొట్టుకుపోయింది స్థానిక ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పరిశీలించారు త్వరితగతిన రోడ్డు మరమ్మతులు చేపడతామని తెలియజేశారు

## భారీ గొయ్యిపడిన బుచ్చయ్యపాలెం రోడ్డు :



**నమస్తే హైదరాబాద్ :** కురిసిన భారీ వర్షాలకు బుచ్చయ్యపాలెం నుండి హుస్సేనగరం గ్రామానికి వెళ్లే రోడ్డు మార్గం బుచ్చయ్యపాలెం చెరువు దగ్గర రోడ్డు మీద పది అడుగుల గొయ్యి ఏర్పడింది ప్రయాణికులు జాగ్రత్తగా వెళ్లవలసిందిగా సంబంధిత అధికారులు కోరుతున్నారు త్వరలో మరమ్మత్తులు చేపట్టి సమస్య తీరుస్తామని అధికారులు చెబుతున్నారు

# వర్షాల వల్ల దెబ్బతిన్న రైతాంగాన్ని ఆదుకోవాలి

## సిపిఐ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి



**నమస్తే హైదరాబాద్ :** ఇటీవల కురిసిన వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలను స్థానిక అధికారులు సందర్శించి నష్టాన్ని అంచనా వేసి పరిహారం అందించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయ రాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం నాడు ఆయన నేరేడుచర్ల మండలంలోని గంటవారి గూడెం గ్రామంలో దెబ్బతిన్న వరి పొలాల్లో సందర్శించిన అనంతరం మాట్లాడుతూ గ్రామానికి చెందిన రావుల సత్యం అనే రైతుకు సంబంధించిన నాటు వేసిన పొలం పూర్తిగా ధ్వంసం అయిపోయిందని, కల్వర్టు తెగిపోయి సుమారు నాలుగు నుంచి ఐదు లారీల కంకర పొలం నిండా కమ్మి వేసిందని, అలాగే ఇటుక మేట వేసిందని కల్వర్టుకు కింద ఉన్న అనేక పొలాలు ధ్వంసం కావడం విచారకరమని అందువలన వ్యవసాయ అధికారులు నష్టం అంచనా వేసి తగిన పరిహారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పొలాలను పరిశీలించిన వారిలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను సామాజిక కార్యకర్త శ్రీలం వీరేంద్ర నాయుడు ఉన్నారు.

# రాష్ట్రస్థాయి పాటల పోటీలో ప్రథమ బహుమతి పొందిన పెద్దపంగా నవ్య



**నమస్తే హైదరాబాద్ :** శనివారం హైదరాబాదులోని చిరంజీవి పుట్టినరోజు వేడుకల సందర్భంగా ఏర్పాటుచేసిన రాష్ట్రస్థాయి పాటల పోటీలో భాగంగా సెమీఫైనల్ లో పాటల పోటీ కార్యక్రమంలో మొదటి విజేతగా ఎంపికైన మన సూర్యాపేట జిల్లా వాసి పెద్దపంగా నవ్య సోమవారం గ్రామం నేరేడుచర్ల మండలం సూర్యాపేట జిల్లా రాష్ట్రస్థాయి పాటల పోటీలో ప్రథమ బహుమతి పొందినందుకు గాను కుటుంబ సభ్యులు బంధుమిత్రులు ఆనందోత్సాహాలతో వేడుకలు జరుపుకున్నారు.

**నమస్తే హైదరాబాద్ :** ఏం.ఎల్.ఏ. కామినేని అదేశాలతొ దిగ్విజయంగా ఆగష్టు15,16తేది కార్యక్రమాలు పూర్తిచేసారన్న కోటప్రోలు కృష్ణ కైకలూరు నియోజక వర్గ ఏం.ఎల్.ఏ. డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఆదేశాలను అనుసరిస్తూ ముదినేపల్లి మండలంలో భారతదేశ ప్రధాని మోడీ పిలుపు మేరకు ప్రతిగ్రామం లోనూ హార్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమం నుండి తీరంగా ర్యాలీలు, నిర్వహించారని,ఆగష్టు 15 వతారీకున ముదినేపల్లి లోని ఆటోనగర్ లో గల బి.జే.పీ.పార్టీ కార్యాలయంలొ జాతీయ జండావందనం కార్యక్రమం నిర్వహించామని,ముదినేపల్లి మండలాధ్యక్ష్యురాలు సత్యవోలు నాగలక్ష్మి ఆధ్వర్యములోమండల బి.జే.పీ. పార్టీ కుటుంబ సభ్యులు జట్టు,జట్టుగా పాల్గొనిఆగష్టు15వ తారీకున వారి వారి పరిసరాలలోని కార్యక్రమాలలొ పాల్గొన్నారని,ఆగష్టు 16వతారీకున భారత రత్నం మాజీ ప్రధాని వాజ్ పేయ్ వర్ధంతి కార్యక్రమంని ముదినేపల్లి ఆటో నగర్ పార్టీ కార్యాలయం నిర్వహించామని,తదుపరి గౌతు లచ్చన్న జయంతి కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించి,హిందూమతానికి ఆదర్శంగానూ,శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భముగా భగవతగీత విశిష్టతని తెలియచేసామని, నితి,నిజాయితీ,పట్టుదలతో ప్రజాస్వామ్య బద్ధముగా మనకి మార్గదర్శకులుగా కామినేని శ్రీనివాస్ ఆదేశాలను అనుసరిస్తూ బి.జే.పి.పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఏలూరు జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ మాట్లాడారు నా వెన్నంటి ఉంటూ బి.జే.పీ.పార్టీ కార్యక్రమాలు రాష్ట్ర బి.జే.పీ.పార్టీ ఆదేశాలను,ఏం.ఎల్.ఏ.కామినేని శ్రీనివాస్ ఆదేశాలతో, నిర్వహిస్తూ,నాతో కలసి బి.జే.పి.పార్టీని బలోపేతం చేస్తున్న ముదినేపల్లి మండల బి.జే.పి.కుటుంబ సభ్యులందరికి ధన్యవాదాలు తెలియచేసారు



# ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడమే సీఎం లక్ష్యం..

## ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి



**నమస్తే హైదరాబాద్ :** అనారోగ్యంతో ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యం అని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి అన్నారు. శనివారం తన క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు ను పంపిణీ చేశారు. 46 మందికి 67,65,252/-రూపాయల చెక్కులు పంపిణీ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు, పారిశ్రామికవేత్త యారవ శ్రీనివాసులు, కావేరి రసూల్, టిడిపి శ్రేణులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కిడ్నీ బాధితురాలికి ఆర్థిక సహాయం



**నమస్తే హైదరాబాద్ :** లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో రాజీవ్ నగర్ కు చెందిన ఆదంబి కిడ్నీ వ్యాధితో బాధపడుతూ చికిత్స కోసం ఆర్థిక సహాయం కోరగా లయన్స్ క్లబ్ వెంటనే స్పందించి క్లబ్ సభ్యుల సహకారంతో రూ. 10,500 సేకరించి అధ్యక్షులు గుండ్రెడ్డి సైదిరెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ పేదలకు అండగా ఉంటూ అవసర సమయంలో సహాయ సహకారాలందించి మానసిక ధైర్యాన్ని కల్పించడానికి కట్టుబడి ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ లయన్ కొణతం సీతారాంరెడ్డి, లయన్ బట్టు మధు, క్లబ్ ప్రధాన కార్యదర్శి షేక్ యూసుఫ్, కోశాధికారి లయన్ సరికొప్పుల నాగేశ్వరరావు పూర్వ అధ్యక్షులు లయన్ కందిబండ శ్రీనివాసరావు గ్యాట్ సభ్యులు లాయర్ విశ్వనాథ్, క్లబ్ సీనియర్ సభ్యులు లయన్ వల్లూరి శ్రీనివాసరావు లయన్ చిలక రాజు శ్రీను, లయన్ బాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న భక్తుల రద్దీ

**వేములవాడ రాజరాజేశ్వరస్వామి వారి ఆలయంలో శ్రావణ మాసం రద్దీ కొనసాగుతోంది. శనివారం ఉదయం వర్షంలోను భక్తులు రాజన్న ఆలయానికి పెద్దసంఖ్యలో తరలివచ్చారు.**వేములవాడ కల్చరల్, ఆగస్టు 16 వేములవాడ రాజరాజేశ్వరస్వామి వారి ఆలయంలో శ్రావణ మాసం రద్దీ కొనసాగుతోంది. శనివారం ఉదయం వర్షంలోను భక్తులు రాజన్న ఆలయానికి పెద్దసంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ధర్మగుండంలో పవిత్రస్నానాలు ఆచరించి, కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించుకున్నారు. ఆయా క్యూలైన్‌ల ద్వారా ఆలయంలోకి చేరుకున్న భక్తులు రాజరాజేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. రాజన్నకు ఇష్టమైన కోడెమొక్కులు చెల్లించుకుని తిరుగు ప్రయాణమయ్యారు. ఘనంగా గోకులాష్టమి వేడుకలు... శ్రావణ మాసంలో గోకులాష్టమి సందర్భంగా ఉదయం 6.30 గంటలకు అర్చకులు అన్ని వైష్ణవ దేవాలయాల్లో అభిషేకము, అర్చనలను ఘనంగా నిర్వహించారు. భీమేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రదోషకాలమున మహాపూజ చేపట్టారు. రాత్రి ఎనిమిది గంటలకు స్వామివారి కల్యాణ మండపంలో ఉట్లు కొట్టుట, డోలోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజన్న ఆలయ ఈవో రాధాబాయి, ఏఈవోలు, సూపరింటెండెంట్‌లు తదితరులు హాజరయ్యారు. వేములవాడ పట్టణంలోని యాదవ్ యూత్ ఆధ్వర్యంలో కృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. యువకులు పెద్ద సంఖ్యలో హాజరై ఉట్టికొట్టుట కార్యక్రమంలో ఉత్సహంగా పాల్గొన్నారు.

# వల్లభాయ్ పటేల్,గౌతులచ్చన్నలు మార్గ దర్శక నేతలు అన్న కోటప్రోలు కృష్ణ ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు



**నమస్తే హైదరాబాద్ :** వల్లభాయ్ పటేల్,గౌతులచ్చన్నలు మార్గ దర్శక నేతలు అన్న కోటప్రోలు కృష్ణ ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు ...పీడత ప్రజల అభ్యున్నతికి తుది శ్వాస వరకు ఉద్యమించిన సర్దార్ గౌతు లచ్చన్న జయంతి సందర్భంగా ముదినేపల్లి మండల బిజెపి నాయకులు వారికి ఘనంగా నివాళులు అర్పించారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ తర్వాత సర్దార్ అనే గౌరవం పొందిన ఏకైక నేత గౌతు లచ్చన్న అని,ఆయన జీవితాంతం పీడత ,తాడిత ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించారని,విద్యావ్యాప్తికి అవిరళ కృషి జరిపారని, ఐదుసార్లు ఎమ్మెల్యేగా, ఒక విడత ఎమ్మెల్సీగా ,మంత్రిగా ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించారు. చివరి నిమిషం వరకు సాధారణ జీవితం గడిపారు అని తెలిపారు.

ఆయన సేవలకు గుర్తింపుగా కూటమి ప్రభుత్వం ఏటా జయంతి కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించడం చాలా ఆనందించదగిన విషయమని కోటప్రోలు కృష్ణ తెలిపారు.

ఈ కార్యక్రమంలో కోటప్రోలు కృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు బి.బి.వి.నరసింహారావు,సత్యవోలు నాగలక్ష్మి, కొల్లిపర నాగరాజు , వత్తుమిల్లి ప్రసాద్, అడుసుమిల్లి సాయి, మొవ్వ ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు

# గాయపడ్డ పోలీసు కి ప్రశంస



**నమస్తే హైదరాబాద్ :** మాజీ సీఎం జగన్ ఇటీవల నెల్లూరు పర్యటన సందర్భంలో విధి నిర్వహణలో భాగంగా తీవ్రంగా గాయపడిన కావలి ఎస్బీ హెడ్ కానిస్టేబుల్ మాలకొండయ్యకు ప్రశంసాపత్రం లభించింది. శుక్రవారం గణతంత్ర దినోత్సవం రోజున జిల్లా ఎస్పీ జీ. కృష్ణకాంత్ చేతుల మీదుగా మాలకొండయ్య ప్రశంసాపత్రాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా మాలకొండయ్య ఆరోగ్యం గురించి వాకబు చేశారు. విరిగిన చేతికి సంబంధించి పూర్తిగా స్వస్థత చేకూరే వరకు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు.

# కృష్ణుడి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవి

**నమస్తే హైదరాబాద్ :** శ్రీ కృష్ణాష్టమి పండుగ సందర్భంగా పట్టణంలోని వెల్లటూరు రోడ్డులో గల శ్రీకృష్ణుని దేవాలయంలో శనివారం ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు గారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జీవి మాట్లాడుతూ, కృష్ణాష్టమి పండుగ అత్యంత ముఖ్యమైన పండుగ అని, ఈ పండుగ రోజున శ్రీకృష్ణుడు లోకానికి శాంతి, ప్రేమ మరియు సౌభాగ్యాన్ని ప్రసాదిస్తాడని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు గారు నాయుకులు,ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

# సినిమా



## మరో హీరోయిన్ దొరికేసిందిరోయ్.

దక్షిణాదిలో 16 ఏళ్లకే చక్రం తిప్పిన హీరోయిన్ రంభ. చిన్న వయసులోనే నటిగా అరంగేట్రం చేసిన ఈ అమ్మడు.. 1992లో రాజేంద్రప్రసాద్ నటించిన ఆ ఒక్కటి అడక్కు సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఫస్ట్ మూవీతోనే సూపర్ హిట్టు అందుకున్న ఈ ముద్దుగుమ్మ.. ఆ తర్వాత ఏవండి ఆవిడ వచ్చింది, తొలి ముద్దు, రౌడీ అన్నయ్య, ముద్దుల ప్రియుడు, అల్లరి ప్రేమికుడు, అల్లుడా మజాకా, బొంబాయి ప్రియుడు, ఖైదీ ఇన్ స్పెక్టర్, హిట్లర్ వంటి చిత్రాల్లో నటించింది. మెగాస్టార్ చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేశ్ వంటి స్టార్ హీరోల చిత్రాల్లో నటించింది. తెలుగులోనే కాకుండా తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషలలో అవకాశాలు అందుకుంది. అభినయం.. చూడచక్కని రూపంతో తక్కువ సమయంలోనే స్టార్ ఇమేజ్ సొంతం చేసుకుంది. కేవలం కథానాయికగానే కాకుండా స్పెషల్ సాంగ్స్ సైతం చేసింది. అల్లు అర్జున్, పూరి కాంబోలో వచ్చిన దేశ ముదురు సినిమాలో స్పెషల్ సాంగ్ చేసింది.కెరీర్ మంచి ఫాంలో ఉండగానే.. 2010లో కెనడాకు చెందిన వ్యాపారవేత్త ఇంద్రకుమార్ ను పెళ్లి చేసుకుంది. వీరికి ఇద్దరు అమ్మాయిలు, అబ్బాయి ఉన్నారు. వివాహం తర్వాత సినిమాలకు పూర్తిగా దూరమైన రంభ.. ఫ్యామిలీతోనే బిజీగా ఉండిపోయింది. ఇక ఇటీవలే సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటుంది. నిత్యం ఫ్యామిలీ ఫోటోస్ షేర్ చేస్తుంది. ఈ క్రమంలోనే రంభ పెద్ద కూతురు ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్శిస్తుంది. అందంలో తల్లిని మించిన ఆ అమ్మాయి.. త్వరలోనే హీరోయిన్ గా ఎంట్రీ ఇవ్వనుందంటూ ప్రచారం నడుస్తుంది. అయితే దీనిపై ఇప్పటివరకు రంభ రియాక్ట్ కాలేదు.మరోవైపు ఇన్నాళ్లు సోషల్ మీడియాలో సందడి చేసిన రంభ.. ఇప్పుడిప్పుడే బుల్లితెరపై పలు ఛానల్స్ షోలలో కనిపిస్తుంది. ఇటీవల తమిళంలో ఓ రియాల్టీలో జడ్జీగా ఉన్న సంగతి తెలిసిందే. ఇక పాత్ర ప్రాధాన్యత ఉన్న సినిమాలు వస్తే నటించేందుకు రెడీగా ఉన్నట్లు తెలుస్తోంది.



## చిన్నగా ఉన్నాయని చింతపడొద్దు.. భోజనం తర్వాత ఇలా చేస్తే..

డయాబెటిస్ ఒక ప్రమాదకరమైన వ్యాధి. రక్తంలో అధిక షుగర్ లెవల్స్ గుండె ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంటాయి. ఇది స్ట్రోక్ ప్రమాదాన్ని పెంచుతుంది. ఇది దృష్టిని కూడా ప్రభావితం చేస్తుంది. ఆహారం, జీవనశైలిలో అవసరమైన మార్పులు చేసుకోవడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించవచ్చు. సోంపు గింజలు డయాబెటిక్ రోగులకు చాలా ప్రయోజనకరంగా ఉంటాయి.

సోంపు గింజలు (%టవఅఅవశ్రీ ఒవవం%) మన వంటగదిలో ఉండే ఒక సాధారణ పదార్థం. వీటిని వంటలో రుచి కోసం, నోటి దుర్వాసన పోగొట్టడానికి ఉపయోగిస్తుంటారు. అయితే, వీటిలో బ్లడ్ షుగర్ స్థాయిలను నియంత్రించే శక్తివంతమైన ఔషధ గుణాలు కూడా ఉన్నాయి. సోంపులో ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఈ పోషకాలు రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను అదుపులో ఉంచడంలో సహాయపడతాయి. ముఖ్యంగా, సోంపులో ఉండే ఫైబర్ జీర్ణక్రియను నెమ్మదిస్తుంది. దీనివల్ల గ్లూకోజ్ రక్తంలో నెమ్మదిగా విడుదలవుతుంది. ఇది భోజనం తర్వాత బ్లడ్ షుగర్ స్థాయిలలో ఆకస్మిక పెరుగుదలను నిరోధిస్తుంది.

సోంపు గింజల నీటిని తయారు చేయడం చాలా సులభం:

ఒక గ్లాసు నీటిలో ఒక టీస్పూన్ సోంపు గింజలు వేయండి.

ఈ నీటిని రాత్రంతా నానబెట్టండి.

ఉదయం, ఈ నీటిని వడకట్టి పరగడుపున తాగండి.

ఈ నీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల బ్లడ్ షుగర్ స్థాయిలు అదుపులో ఉంటాయి. అయితే, ఇది మధుమేహానికి పూర్తి పరిష్కారం కాదు, కేవలం ఒక సహాయక చికిత్స మాత్రమే అని గుర్తుంచుకోవాలి. మీరు మధుమేహంతో బాధపడుతుంటే, తప్పనిసరిగా మీ డాక్టర్‌ను సంప్రదించి, వారు సూచించిన మందులను వాడాలి. సోంపు గింజల నీటిని ఒక అనుబంధ చికిత్సగా మాత్రమే ఉపయోగించాలి.

మధుమేహాన్ని నియంత్రించడంలో సోంపు గింజల నీటితో పాటు, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, ఒత్తిడిని తగ్గించుకోవడం కూడా చాలా ముఖ్యం. ఈ జీవనశైలి మార్పులు మధుమేహాన్ని సమర్థవంతంగా నియంత్రించడానికి సహాయపడతాయి.

సోంపు గింజలు ఫైబర్, విటమిన్ సి, కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం, ఐరన్ మొదలైన మూలకాలను కలిగి ఉంటాయి. అవి యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉన్నట్లు తేలింది.


సోంపు గింజల్లో ఫైటోకెమికల్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలో ఇన్సులిన్ పరిమాణాన్ని పెంచుతాయి. ఇది రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడుతుంది. చెడు కొలెస్ట్రాల్‌ను కూడా తగ్గిస్తుంది.

మీరు సోంపు గింజలను అలాగే తినవచ్చు. లేదా సోంపు గింజల నీటిని తాగవచ్చు. డయాబెటిక్ రోగులు సోంపు టీ తయారు చేసుకుని తాగవచ్చు. ప్రతిరోజూ భోజనం తర్వాత సోంపు గింజల్లో నానబెట్టిన నీరు తాగడం వల్ల చక్కెర స్థాయిలు నియంత్రించవచ్చు. బరువు తగ్గడానికి కూడా ఇది ప్రయోజనకరంగా ఉంటుంది.

గమనిక: ఈ కథనం సాధారణ సమాచారం ఆధారంగా రూపొందించాం. టీవీ8 న్యూస్ దీనిని ఆమోదించదు. వీటిని పాటించే ముందు ఎల్లప్పుడూ వైద్య సలహా తీసుకోవాలి.



## హార్ట్ అటాక్ రాకుండా ఉండాలంటే వెంటనే ఈ అలవాట్లను మానేయండి..!



మన బాడీలో కొలెస్ట్రాల్ లెవెల్స్ పెరిగిపోతే హార్ట్ అటాక్, స్ట్రోక్, హై బీపీ లాంటి ప్రాబ్లమ్స్ వచ్చే ఛాన్సెస్ చాలా పెరుగుతాయి. అందుకే కొలెస్ట్రాల్‌ను టైమ్‌కు కంట్రోల్‌లో ఉంచుకోవడం ఇంపార్టెంట్. కొన్ని బ్యాడ్ హ్యాబిట్స్ వల్ల ఇది మరింత ఎక్కువగా పెరుగుతుంది. డైలీ లైఫ్‌లో కొన్ని చెడు అలవాట్లను మానుకుంటే మన గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. ఈ హ్యాబిట్స్ మొదట్లో చిన్నవిగా అనిపించినా.. దీర్ఘకాలంలో మన ఆరోగ్యానికి పెద్ద సమస్యలను తెచ్చిపెడతాయి.

బ్యాడ్ ఫుడ్ హ్యాబిట్స్

ఫ్యాట్స్, ట్రాన్స్ ఫ్యాట్స్ ఎక్కువగా ఉన్న ఫుడ్స్ కొలెస్ట్రాల్ పెరగడానికి మెయిన్ రీజన్స్. రెడ్ మీట్, నెయ్యి, పన్నీర్, సన్‌ఫ్లవర్ ఆయిల్‌తో చేసిన ఫుడ్స్ దీన్ని బాగా పెంచుతాయి. ఇవి బ్లడ్ వెసెల్స్‌లో ఫ్యాట్ చేరడానికి దారి తీస్తాయి. గుండె ఆరోగ్యం కోసం వీటిని తక్కువగా తినాలి.

ఫ్రైడ్, ఫాస్ట్ ఫుడ్స్

బర్గర్, పిజ్జా, సమోసా, ఫ్రెంచ్ ఫ్రైస్ లాంటి ఫాస్ట్ ఫుడ్స్‌లో ట్రాన్స్ ఫ్యాట్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి బ్యాడ్ కొలెస్ట్రాల్ (%ాణూ%) లెవెల్స్‌ను పెంచడమే కాకుండా.. గుడ్ కొలెస్ట్రాల్ (%ఎణూ%) లెవెల్‌ను తగ్గిస్తాయి. వీటిని తక్కువగా తింటే కొలెస్ట్రాల్ కంట్రోల్‌లో ఉంటుంది.

యాక్టివిటీ లేకపోవడం

డైలీ కరెక్ట్‌గా ఫిజికల్ యాక్టివిటీస్ లేకపోతే బాడీలో ఫ్యాట్ పేరుకుపోతుంది. ఎక్సర్‌సైజ్ లేకుండా ఎక్కువ టైమ్ కూర్చుంటే కొలెస్ట్రాల్ లెవెల్స్ పెరగవచ్చు. మార్నింగ్ లేచి కొద్దిసేపు వాకింగ్, లైట్ ఎక్సర్‌సైజ్ లాంటి హ్యాబిట్స్ పెంచుకోవడం చాలా అవసరం.

స్మోకింగ్, ఆల్కహాల్

ఈ రెండు హ్యాబిట్స్ గుండె ఆరోగ్యాన్ని చాలా డ్యామేజ్ చేస్తాయి. ఇవి గుడ్ కొలెస్ట్రాల్‌ను తగ్గించి బ్యాడ్ కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. బ్లడ్ వెసెల్స్‌లో ఫ్యాట్ పేరుకుపోవడం వల్ల హార్ట్ అటాక్ వచ్చే ఛాన్సెస్ పెరుగుతాయి. వీటిని పూర్తిగా మానేయడం బెటర్.

స్ట్రెస్, నిద్రలేమి

స్ట్రెస్ ఎక్కువగా ఉండటం వల్ల కార్టిసాల్ హార్మోన్ లెవెల్ పెరుగుతుంది. ఇది బాడీలో ఫ్యాట్ స్టోరేజ్‌ను బ్యాలెన్స్ లేకుండా చేస్తుంది. కరెక్ట్‌గా నిద్ర లేకపోవడం వల్ల బాడీకి పూర్తిగా రెస్ట్ దొరకదు. ఎక్కువ కాలం స్ట్రెస్ కూడా కొలెస్ట్రాల్‌ను ఎఫెక్ట్ చేస్తుంది.

ప్రాసెస్డ్ ఫుడ్స్

కుకీస్, కేక్స్, చాక్లెట్స్, స్వీట్స్, కోల్డ్ డ్రింక్స్ లాంటి ఫుడ్స్‌లో షుగర్, ట్రాన్స్ ఫ్యాట్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి ట్రైగ్లిసరైడ్స్, బ్యాడ్ కొలెస్ట్రాల్‌ను స్పీడ్‌గా పెంచుతాయి. అందుకే వీటిని తినడం మానేయడం లేదా తక్కువగా తీసుకోవడం మంచిది.

గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే లైఫ్‌లో చిన్న చిన్న చేంజెస్ తీసుకురావాలి. కొలెస్ట్రాల్‌ను కంట్రోల్ చేయాలంటే మనమే కొన్ని రూల్స్ ఫాలో అవ్వాలి. ఫిజికల్ వర్క్, గుడ్ ఫుడ్ హ్యాబిట్స్, స్ట్రెస్ తగ్గించుకోవడమే మార్గం.

## టీమిండియాకు భారీ షాక్.. ఆసియా కప్‌కు ఆ టాప్ ప్లేయర్లు దూరం

క్రికెట్ అభిమానులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఆసియా కప్ 2025 కోసం భారత జట్టులో ఎవరు ఉంటారనేది ఇప్పుడు పెద్ద ప్రశ్నగా మారింది. ఒకపక్క టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ గాయం నుంచి కోలుకుంటున్నారు. ఇప్పుడు టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా ఫిట్‌నెస్ గురించి ఒక కీలకమైన అప్‌డేట్ వచ్చింది. టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం.. ఆసియా కప్ జట్టు ఎంపికకు ముందు హార్దిక్ పాండ్యా ఫిట్‌నెస్ టెస్టులో పాల్గొనాల్సి ఉంది. ఒకవేళ అతను ఫిట్‌గా లేకపోతే, టీమిండియాకు అది పెద్ద ఎదురుదెబ్బే.

భారత వైట్‌బాల్ క్రికెట్ జట్టుకు హార్దిక్ పాండ్యా ఒక స్ట్రాంగ్ ఆల్ రౌండర్. అతను 2024 టీ20 వరల్డ్ కప్, 2025 ఛాంపియన్స్ ట్రోఫీ విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. అయితే, అతని ఫిట్‌నెస్ ఇప్పుడు ఆసియా కప్ 2025కు ముందు ప్రశ్నార్థకంగా మారింది. జూలై మధ్య నుంచి ముంబైలో హార్దిక్ కఠినంగా ప్రాక్టీస్ చేస్తున్నప్పటికీ, ఆసియా కప్ జట్టులో స్థానం దక్కించుకోవాలంటే తప్పనిసరిగా ఫిట్‌నెస్ టెస్ట్ పాస్ అవ్వాలి.

హార్దిక్ పాండ్యా కంటే ముందు, మరో స్టార్ ఆటగాడు శ్రేయస్ అయ్యర్ జూలై 28-29 మధ్య ఫిట్‌నెస్ టెస్టులో పాల్గొన్నాడు. అతను ఫిట్‌గా ఉన్నట్లు ప్రకటన వచ్చింది. దీంతో ఆసియా కప్ జట్టులో అతని స్థానం దాదాపు ఖాయం అయినట్లు తెలుస్తోంది. అయ్యర్ కెప్టెన్సీలో కోల్‌కతా నైట్ రైడర్స్ ఐపీఎల్ 2024 టైటిల్ గెలిచింది. అలాగే, ఐపీఎల్ 2025లో పంజాబ్ కింగ్స్‌ను ఫైనల్‌కు చేర్చాడు. 2023 డిసెంబర్ తర్వాత అయ్యర్ భారత్ తరపున ఒక్క టీ20 మ్యాచ్ కూడా ఆడలేదు. అయితే, ఛాంపియన్స్ ట్రోఫీలో అతను అత్యధికంగా 243 పరుగులు చేసి అద్భుతమైన ప్రదర్శన కనబరిచాడు. భారత టీ20 జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కూడా హెర్నియా సర్జరీ తర్వాత కోలుకుంటున్నారు. ఆసియా కప్‌లో ఆడటంపై ఇంకా స్పష్టత రాలేదు. అయితే, అతను సోషల్ మీడియా పోస్టుల ద్వారా ఆసియా కప్‌లో ఆడేందుకు సిద్ధంగా ఉన్నట్లు సూచనలు ఇచ్చారు. నివేదికల ప్రకారం, సూర్యకుమార్ యాదవ్‌కు నేషనల్ క్రికెట్ అకాడమీలో మరో వారం పాటు ప్రాక్టీస్ చేయాల్సి ఉంది. అక్కడ ఫిజియో, మెడికల్ టీమ్ అతని ఫిట్‌నెస్‌ను పర్యవేక్షిస్తాయి. జోష్ హేజిల్‌వుడ్ : గతేడాది జరిగిన ఐపీఎల్ మెగా వేలంలో ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ జోష్ హేజిల్‌వుడ్‌ను రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు రూ.12.50 కోట్ల భారీ ధరకు సొంతం చేసుకుంది. అయితే అతడు నడుం నొప్పి గాయంతో ఇబ్బంది పడుతున్నాడు. ఈ గాయం కారణంగానే చాంపియన్స్ ట్రోఫీకి




కూడా దూరమయ్యాడు. ఇక తాజా సీజన లో అతడు ఆడతాడా? లేదా? అనే విషయంలో ఇప్పటికీ స్పష్టత రాలేదు. ఆడకపోతే మాత్రం ఆర్సీబీకి పెద్ద బొక్కే.

మయాంక్ యాదవ్ : లక్నో సూపర్ జెయింట్స్ యువ పేసర్ మయాంక్ యాదవ్‌ను రూ.11 కోట్లకు రిటైన్ చేసుకుంది. గాయం నుంచి కోలుకుంటున్న మయాంక్ యాదవ్ ఐపీఎల్ తొలి అర్ధ భాగానికి దూరం అయ్యాడు. రెండో అర్ధ భాగంలో ఆడేది కూడా అనుమానంగానే ఉంది. ప్రస్తుతం బెంగళూరులోని %దీజజ×% సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో బౌలింగ్ ప్రాక్టీస్ మొదలుపెట్టాడని సమాచారం.మిచెల్ మార్ష్ : ఆస్ట్రేలియా టీ20 కెప్టెన్ మిచెల్ మార్ష్‌ను లక్నో సూపర్ జెయింట్స్ రూ.3.40 కోట్లకు కొనుగోలు చేసింది. కానీ వెన్నునొప్పి సమస్య కారణంగా ఐపీఎల్ 2025 తొలి అర్థభాగానికి అందుబాటులో ఉండడం లేదు. ఇదే గాయం కారణంగా అతడు ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో కూడా పాల్గొనలేదు. జస్‌ప్రీత్ బుమ్రా : టీమిండియా స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రాను రూ. 18 కోట్లకు రీటెయిన్ చేసుకుంది ముంబై ఇండియన్స్. అయితే ఆస్ట్రేలియాతో జరిగిన పర్యటనలో బుమ్రా నడుం నొప్పితో ఇబ్బంది పడ్డాడు. అప్పటి నుంచి బుమ్రా ఆటకు దూరమయ్యాడు. ఈ గాయం కారణంగానే చాంపియన్స్ ట్రోఫీకి కూడా దూరంగా ఉన్నాడు. ఇక తాజాగా ఐపీఎల్ కు కూడా దూరమయ్యే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం అందుతున్న సమాచాం ప్రకారం ఐపీఎల్ తొలి రెండు వారాలకు అతడు అందుబాటులో ఉండడని తెలుస్తోంది.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..